# దుర్గాపూజలో 'దుర్గాదేవి'కి హారతి ఇచ్చిన గవర్నర్

**హైదరాబాద్,అక్టోబర్14(కెరటం ప్రతినిధి)**

బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బంజారా హిల్స్‌లో గల బంజారా ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్న శ్రీశ్రీ దుర్గా పూజా వేడుకలకు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ విచ్చేశారు. ఆరు రోజుల ఈ ఉత్సవాలలో రెండో రోజు గవర్నర్ అమ్మవారికి హారతి ఇచ్చారు. అనంతరం పుష్పాంజలి, దేవి భోగ్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గా పూజ ప్రజలలో ఐక్యతా భావాన్ని కలుగజేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రంజిత్ పాల్ మాట్లాడుతూ దుర్గా మాత పూజ చేయడం, ప్రజలందరిపైనా ఆమె ఆశీర్వాదాలు ఉండాలని కోరుకోవడం ఈ వేడుకల ఉద్దేశమన్నారు. అదే సందర్భంలో బెంగాలీ సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేయడం కూడా అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎప్పటికీ గుర్తుండిపోయేలా చేయడమే లక్ష్యమన్నారు. 1984లో హైదరాబాదుకు వచ్చిన బెంగాలీలు ఈ ఉత్సవాలను ప్రారంభించారని తెలిపారు. ఇందులో అధిక శాతం ఉద్యోగాలలో బదిలీపై వచ్చిన వారేనన్నారు. ఈ అసోసియేషన్ ఇప్పుడు దుర్గా పూజతో పాటు పలు సాంస్కృతిక, సాహిత్య, సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుందన్నారు. దీంతో ప్రసిద్ధి సంస్థగా ఎదిగిందన్నారు. సంప్రదాయ, ప్రామాణిక బెంగాలీ వాతావరణాన్ని తీసుకురావడానికి కోల్‌కతా నుంచి శిల్పులు, కళాకారులను ఆహ్వానించామన్నారు. ఇలా తెలంగాణలో ఏ బెంగాలీ అసోసియేషన్ చేయలేదన్నారు. ఇది మొదటిసారి అన్నారు. పండాల్‌ను కోల్‌కతా నుంచి వచ్చిన శిల్పులు బెంగాల్ సంప్రదాయ శైలిలో అలంకరించారని తెలిపారు.

ఈ ఉత్సవాలలో బెంగాల్ నుంచి వచ్చిన కళాకారులు సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాలతో అలరించనున్నారు. అక్టోబర్ 13వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అమ్మవారికి పుష్పాంజలి జరుగుతుందన్నారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మూడు వరకు అమ్మవారికి భోగం సమర్పిస్తారన్నారు. ఈ భోగం ప్రసాదం రూపంలో భక్తులకు అందిస్తున్నామని చెప్పారు. సాయంత్రం 6.30 నుంచి 7.30 గంటల మధ్య సంధ్యా ఆరతితో ప్రారంభమవుతుందని తెలిపారు. ఇక



ప్రతిరోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించనున్నాయని తెలిపారు. కోల్‌కతా, ముంబై నుంచి వచ్చిన ప్రముఖ కళాకారులు, గాయకులు ప్రదర్శనలు ఇవ్వనున్నారని చెప్పారు. అక్టోబర్ 11వ తేదీ ఉదయం 6.24 నుంచి 7.12 గంటల మధ్య వేద స్నానం, పూజ, పద్మ పుష్ప దానం, దీపం దానం నిర్వహించనున్నామని తెలిపారు. అక్టోబర్ 12న మహా నవమి నాడు దుర్గా మహా స్నానం, నవమి పూజ, అనంతరం మధ్యాహ్నం 1.00 నుంచి 2.00 గంటల మధ్య హెూమం జరుగునన్నారు. ఉత్సవాల చివరి రోజు అయిన దశమి నాడు భక్తులు దాండియా నృత్యంలో పాల్గొంటారన్నారు. దీని తర్వత అమ్మ వారికి పూజ, పూల సమర్పణ జరుగుతుందన్నారు. అనంతరం మహిళలు సింధూర్ కేళా కార్యక్రమంలో పాల్గొని, భోగం సమర్పిస్తారన్నారు. మహిళలు మొదటగా అమ్మవారికి సిందూరం సమర్పిస్తారన్నారు. తర్వత తమ స్నేహితులకు, ఇతర మహిళలకు పూస్తారన్నారు. సాయంత్రం మొదట అద్దాన్ని నిమజ్జనం చేయనున్నామని చెప్పారు. తర్వత దుర్గామాత విగ్రహాన్ని బంజారా ఫంక్షన్ హాల్ నుంచి హుస్సేన్ సాగర్ వరకు ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేయనున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సంజయ్ పాన్ మాట్లాడుతూ బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ బెంగాలీలు, జంట నగరాల్లోని ఇతర కమ్యూనిటీల మధ్య సోదరభావం, స్నేహభావం, సహకారాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఉన్న ప్రీమియం క్లబ్ అన్నారు. ఈ లక్ష్యాన్ని నెరవేర్చడంలో అసోసియేషన్ ఎంతగానో కృషి చేస్తుందన్నారు. దీనికి గాను దుర్గా పూజ వార్షిక వేడుకలు ఉత్తమ వేదికను అందిస్తుందన్నారు. ఐక్యతకు ప్రతీకగా నిలిచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కలవన్నారు. ముగింపు వేడుకలో అన్ని వర్గాలు, భాషలు, ప్రాంతాల ప్రజలు పాల్గొంటారని చెప్పారు.

ఈ సందర్భంగా బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ డాక్టర్ త్రిషీతా ముఖర్జీ మాట్లాడుతూ బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ గొప్ప వారసత్వాన్ని కలిగి ఉందన్నారు. ఇది సంపన్నమైన బెంగాలీ సాంస్కృతిక సంప్రదాయాలు, చరిత్ర, వైభవం, ఆధ్యాత్మికత, వినోదంతో కూడి ఉందన్నారు. దీంతో పండుగలు చిరస్మరణీయంగా నిలుస్తున్నాయన్నారు. బెంగాల్ బయట బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ వేడుకలు అత్యుత్తమమైనవిగా చెప్పవచ్చున్నారు.

మహిళలను మన కుటుంబం, సమాజం, దేశానికి కీలకంగా భావించడం ముఖ్యమన్నారు. సమానత్వానికి అనుకూలమైన వాతావరణం సృష్టించబడాలన్నారు. మహిళలను గౌరవించడం ఎంత ముఖ్యమో, వారి అస్తిత్వాన్ని, ప్రతి వ్యక్తి జీవితంలోనూ కుటుంబంలోనూ సమాజంలోనూ గుర్తించడం అంతే ముఖ్యమన్నారు. ఈ ఆరాధన ఆధ్యాత్మిక ప్రపంచంలో స్త్రీ శక్తి పవిత్రతను ప్రతిఫలింప చేస్తుందన్నారు.

# అపర్ణ సైబర్‌స్కేప్ మొట్టమొదటి దుర్గాపూజ, బతుకమ్మ, నవరాత్రి వేడుకలు!

**హైదరాబాద్,అక్టోబర్14(కెరటం ప్రతినిధి)**

అపర్ణ సైబర్‌స్కేప్ ఇటీవల దుర్గాపూజ, బతుకమ్మ మరియు నవరాత్రుల మొట్టమొదటి గొప్ప వేడుకలను నిర్వహించింది, ఇది సంఘం సాంస్కృతిక క్యాలెండర్‌లో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ కార్యక్రమం విభిన్న సంప్రదాయాలను ఒకచోట చేర్చింది, భారతీయ పండుగల గొప్ప వస్త్రాన్ని ప్రదర్శిస్తూ నివాసితుల మధ్య ఐక్యత, చేరికను ప్రోత్సహిస్తుంది. దేవి దుర్గను లోతైన భక్తితో పూజించారు. విస్తృతమైన ఆచారాలలో అందంగా రూపొందించిన విగ్రహాల ప్రతిష్టాపన, పుష్పాలు మరియు సాంప్రదాయ అలంకరణలతో అలంకరించ బడి ఉంటుంది. నివాసితులు ప్రార్థనలు, కీర్తనలు, నైవేద్యాలలో పాల్గొన్నారు, వారి భక్తిని వ్యక్తం చేస్తూ, బలం మరియు శ్రేయస్సు కోసం ఆశీర్వాదాలు కోరుతున్నారు. ఇది చాలా ప్రసిద్ధ ధునుచి నృత్యంలో నివాసితులు చురుకుగా పాల్గొన్నప్పుడు ఇది



మంత్ర ముగ్దులను చేసే క్షణం. వివాహిత స్త్రీలు ఒకరిపై ఒకరు సిందూరం (వెర్మిలియన్) పూసుకుంటారు, దేవత పట్ల వారి ప్రేమ మరియు గౌరవాన్ని సూచిస్తుంది అక్టోబర్ 13,2024న నల్లగండ్ల సరస్సులో జరిగిన అపర్ణ సైబర్‌స్కేప్ కోసం దేవి దుర్గ యొక్క విసర్జన్ ఆధ్యాత్మికత మరియు సమాజ బంధాన్ని అందంగా విలీనం చేసే ఒక శక్తివంతమైన వేడుక. ఈ వార్షిక కార్యక్రమం దుర్గాపూజ యొక్క ముగింపును సూచిస్తుంది, ఇక్కడ భక్తులు ఒక వారం ఉత్సవాల తర్వాత అమ్మవారికి వీడ్కోలు పలికారు.



## కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డిని సత్కరించిన కె.వి రంగాకిరణ్

**కొత్తగూడెం, అక్టోబర్14(కెరటం ప్రతినిధి)**

ఉమ్మడి ఖమ్మం - వరంగల్ జిల్లాల సభ్యత్వ నమోదు -2024కు సంబంధించి వరంగల్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో సమావేశం జరిగినది. ఈ సమావేశానికి బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి హాజరైనారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు కె.వి రంగాకిరణ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నియోజకవర్గ కన్వీనర్లు కుంజా ధర్మ (భద్రాచలం), పొనిశెట్టి వెంకటేశ్వర్లు (కొత్తగూడెం), పోడియం బాలరాజు (పినపాక), గొట్టిపోళ్ల శ్రీనివాస్ (అశ్వారావుపేట) పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ పూర్తి సమస్యాత్మకమైన అడవి ప్రాంతం అయిన కొత్తగూడెం జిల్లాలో సభ్యత్వాలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకొని ప్రశంసించినారు. పార్టీలోని ప్రతి నాయకుడు తప్పనిసరిగా వారి వారి పోలింగ్ బూత్‌లో 200 సభ్యత్వాలు చెయ్యాలని కోరినారు. అనంతరం జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఎన్నికల్లో ఇంచార్జ్‌గా వ్యవహరించి అత్యధికంగా సీట్లు ఓట్లు సాధించడానికి ఎనలేని కృషి చేసిన కిషన్ రెడ్డిని బీజేపీ జిల్లా అధ్యక్షులు కె.వి రంగాకిరణ్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కుంజా ధర్మ, పొనిశెట్టి వెంకటేశ్వర్లు, పోడియం బాలరాజు, గొట్టిపోళ్ల శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.



## బౌద్ధ ఆరామాలను సందర్శించిన ప్రముఖ కవి జయరాజు

**కొత్తగూడెం, అక్టోబర్14(కెరటం ప్రతినిధి)**



ప్రముఖ కవి, ఎన్నో వందల పాటలు రాసి, పాడిన జయరాజు కారుకొండ రామవరంలోని బౌద్ధ ఆరామాలను కుటుంబ సమేతంగా సందర్శించారు. అనంతరం బౌద్ధ ఆరామాలను ఏ విధంగా డెవలప్ చేయాలనే అంశాలపై అడిషనల్ కలెక్టర్ విద్యాలతకు పలు సుచనలు ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా బుద్ధ భూమి మాస పత్రికను కొత్తగూడెం బిఎస్ఐ జిల్లా అధ్యక్షురాలు కొచ్చెర్ల కమలారాణికి, పంచాయితీ సెక్రటరి లక్ష్మికి బుద్ధ భూమి మాస పత్రికను అందించడం జరిగింది.

## అవినీతి రహిత సమాజం కోసం యువత రాజకీయాల్లోకి రావాలి

**ఆజాద్ అధికార్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అభయ్ దీప్.**

**కొత్తగూడెం, అక్టోబర్14(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్రంలో ఆజాద్ అధికార్ సేన పార్టీ విస్తరణలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సోమవారం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అభయ్ దీప్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అధ్యక్షుడు కోరి శ్యామ్ సుందర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి బోడికల ప్రేమ్ దయాళ్‌లతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో కమిటీల ఏర్పాటు పార్టీ కార్యచరణ, ప్రజల్లో పార్టీని బలోపేతం చేయడం వంటి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు అభయ్ దీప్ మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు మాజీ ఐపీఎస్ అధికారి అమితాబ్ ఠాకూర్ ఆదేశాలతో పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా అన్యాయం, అవినీతి, అణిచివేతకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని, పేద, సామాన్య, అణగారిన పేద ప్రజల పక్షాన నిలవాలని చెప్పారు. సామాజిక స్పృహ కలిగి రాజకీయాల్లోకి రావాలనే ఆసక్తి ఉన్న వారికి ఆజాద్ అధికార్ సేన వేదికగ ఉంటుందని అవినీతిరహిత సమాజంగా ఉండాలంటే ముఖ్యంగా యువత రాజకీయాల్లోకి రావాలని తెలియజేశారు.